

కళ్లిపోయినపలుకులు, చెడినచిగుళ్లు మీ శరీరమునంతను విషమింపచేయగలవు. క్రిమిమారకము, హానికరమైనదీ-భద్రమూ, ఆహ్లాదకరమునగు "థిమోసిన్" తో సత్యము నోటిని శుభ్రపరచి యారోగ్యమును రక్షించుకొనుము. "థిమోసిన్" పయోరియా, మలబద్ధకము, శూలనొప్పి, కడుపునొప్పి, కీళ్లమంటలు, హృదయవ్యాధులు మున్నగువానినన్నిటిని నయమొనర్చును.

THYMOCIN

అన్ని నోటి జబ్బులను పోగొట్టును.
వండ్లయొక్కయు, నోటియొక్కయు పరిశుభ్రతకు
భోజనానంతరము పుక్కిలించవలెను.
సోల్ యేజంట్లు:—టి. ఎం. తాకోర్ అండ్ కంపెనీ,
బొంబాయి 7.

గర్భినాల్

(రిజిష్టర్డు)

ఇది స్త్రీలగర్భాశయములకు గొప్ప వైద్యులచే నిర్మయింపడిన అమోఘమగు బలవర్ధకౌషధము. గర్భాశయవ్యాధులచే పీడింపబడు స్త్రీలకు మహాప్రసాదము గొప్ప బలకారకౌషధము. ఒకసారి వాడినచో తెలియగలదు.

నేడే ఒక సీసా కొనుడు. కమిషన్లుండరినన్దను దొరకును. లేనిచో క్రిందివారికి వ్రాయుడు:

THE VIJAYA PHARMACY,
TRICHUR.
స్థాపితము: 1932

శ్రీ ఆనందభవన్

నెం. 16, అయ్యప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

కాఫీ & భోజన హోటల్

పరిశుభ్రమై-దివ్యమైన-బహురుచిగల భోజనము పెట్టబడును.
ఉ॥ 9-30 నుండి మ॥ 2-30 వరకు సా॥ 6 నుండి రా॥ 9-30 వరకు
తినగల పదార్థములు-స్వచ్ఛమైన కాఫీ ఫలహారములు దొరకును. స్త్రీలకు ప్రత్యేకస్థలము.
టి పార్టీలకు సప్లయి చేయబడును.

PSG

యంత్రపరికరములు, ఎలెక్ట్రిక్ మోటారులు, బట్టల యంత్రసామగ్రి, సెంట్రిఫ్యూగల్ పంపులు, వ్యవసాయపు పనిముట్లు, పెషిలు, మూసె మిల్లులు, పెషిలరీ, గృహనిర్మాణము వగైరా, తయారు చేయువారు:



చిన్నికథ

సముద్రంలోని నీటిబొట్టు

త్రిగుణపతాకాలు సగర్వంగా ఆకాశవీధిని జాట్యంచేస్తున్నయ్. పరసపుష్ప రెండుమందల పతాకాలు యీంద్రధనస్సు భ్రాంతిని కలుగజేస్తున్నవి. ఊరేగింపుకు నాయకత్వం వహించిన యువతీయువకుడు, ఉత్సాహంతో, ముందుకు సాగిపోతూ వున్నాడు. చాకిరేవరణంలో ఆనందోద్రేకం తాండవం చేస్తోన్నది. జనసమూహం వీళ్లని తిలకిస్తూ మంత్రముగ్ధుల్లా నిల్చునిపోయారు. విద్యుత్కాంతిలా, యువతీ యువకుల దండి శక్తిని ప్రసారిస్తు, ముసలివాళ్లల్లోకూడా వుద్రేకం రెచ్చగొట్టుతున్నది వాళ్ల ఆవేశపూరిత నినాదాలు. పోలీసు భటులమీద సమ్మెట పోట్లులా పనిచేస్తూన్నై ధీరుడ్వంతో వాళ్ళు ఆ వూరేగింపును అటంకపరచలేకపోతున్నారు. ప్రచండ వేగంతో బుసలుకొడుతూ పురోగమించే సముద్రకెరటాన్ని గడ్డిపోచలు ఆపలేవు అటంకపరచడానికి యత్నిస్తే, తుత్తునియలై పోగలవు. "జై స్వతంత్రభారత్" "నిష్పక్షపాతం కర్తవ్యాలి" నినాదాలు పర్జన్యకి గర్జనల్లా, ప్రతిధ్వనిస్తూ, జనసమూహాలలోని వారిని పులకింపజేస్తున్నయ్ యువకరక్తం పుష్పాగింది. ఆవేశం, తన్మయత్వం, వారి నలముకున్నవి. ముందుకు సాగిన కొలదీ, ఊరేగింపు సంఖ్య అధికమవసాగింది. విప్లవవాయుకుల విజృంభణతో ప్రజలు ఆనందభరితులయారు. తమ ఆనందాన్ని యీరూపంగా ప్రకటిస్తూవున్నారు. దేశద్రోహికూడా ఆ సందర్భంలో తన మాత్రాన్ని విస్మరించి, మైమరపుతో వూరేగింపులో పాల్గొంటున్నాడు.

కానీ యీ వూరేగింపు వొక్కవ్యక్తికి మాత్రం మాత్రం తీరకపోయింది దూరంనుంచి యీ వుత్సాహ ప్రకటనని చూసు, బాధపడిపోతున్నాడు. అతనొక్కడే అతీతుడుగా వుండిపోయాడు. యింతటి జనసమూహాల్ని సమ్మోహించగలిగిన విషయం, ఆవొక్కవిద్రవ్యక్తిని మాత్రం కదలించలేకపోయింది అతను ప్రపంచం చేత క్రూరంగా త్యజించబడ్డాడు, ప్రపంచం తనదికానన్నదు, ప్రాపంచిక విషయాల్తో తనకెందుకు సంబంధం? సముద్రం తనగర్భంలోంచి వోఅమూల్యరత్నాన్ని, తీసినకి విసిరివేసిందని, నిర్లక్ష్యంతో... అట్టవంటి చిన్నరత్నాలే. తీసుకు భూషణప్రాయం అనిగుర్తించలేకపోయింది. అతనిప్పుడు అనాథుడు పూటకు పొట్టగడుపుడు. తన దేహాన్ని దాచుకోడానికి ఆశ్రయం లేదు. శరీరం కప్పడానికి వస్త్రపేలికలే దిక్కయాయి యీ వూరేగింపు అతని విషాదచరిత్రను స్మృతికి తెచ్చి బాధిస్తున్నది. నిశ్చల జలసమాధానంలో వున్నవాన కలుగజేసింది. మానిపోతున్న గాయాన్ని కదిలించి, క్యనవళ్ళించజేస్తోంది. అది వోఅంపులోలే!! జరిగిన సంఘటనలు తనకళ్లయెదుట పరిభ్రమించాయి.

* * *

ఆరోజు అతను ఆఫీసుకు ఆలస్యంగా వెళ్లడం సంభవించింది. ఉదయంనుంచీ వొకటే జడివాన. తన చిన్నయిల్లంతా పరహ ప్రహస్తాల్తో వర్షాన్ని కావలించుకున్నది...యిల్లంతా అడివాయింది. కలి చలికి వొణికిపోతూ, తడిసిపోయిరబొగ్గులతో వంటచేయడంలో ఆలస్యమైంది...ఆరకాయ, మజ్జిగతో గంగబ రెండుముద్దలు నోట్లో వేసుకుని బయటపడ్డాడు. ఆఫీసుకు ఆలస్యమవుతానన్న భయం పీడిస్తుంటే, సుఖంగా భోంచేయలేకపోయాడు...ఆఫీసు ప్రవేశించేసరికి గుండె లబిక్కుపిక్కుమంటూనే వున్నాయి. అధికారి దయాదాక్షిణ్యాలు లేని చండశాసనుడు...యెప్పుడూ, తనకంటే బడివున్నవాళ్లమీదబడి కబళిద్దామా అనుకుంటే మనుష్యుడు...కర్కశకంఠంతో అతడు ఆఫీసు అంతా గింగురుమంటూ కేకలు వేస్తుంటే, యెదుటివాడికి నోటినుంచి మాటపెకలదు...అల్లాంటి వాడు తనని క్షమిస్తాడా? టైమ్ పదిగంటల యిరవై నిమిషాలు ... యిరవైనిమిషాలు ఆలస్యం! అధికారి పక్కనేవున్న జపాకాగడియారంవుపిమిచూచాడు...అధికారి గాడిపోలిందా దానికూడా? పిలిలా నిశ్శబ్దంగా అడుగులువేస్తూ సంతకం రిజిష్టర్ సమీపించాడు..."రాజేంద్రం" అధికారి సింహగర్జన...వురుములు పోయింది ...యిక నేనుధారగా దూమణగ్నం! చటుక్కున సంతకం పెడుతూన్న చేతిలోంచి కలం జారిపోయింది. భయంతో గుండెలు కొట్టుకుంటున్నాయి గడియారం కంటే వేగంతో...

"యేం రాజేంద్రం! యిరవై నిమిషాలు ఆలస్యంగా వచ్చావ్? యెన్నిసార్లు పదిగంటలకు రావాలని చెప్పాను?" "యింటిదగ్గర వర్షంమూలాన ... ఇంట...ఆలస్యమైంది!" చేతులనులుముతూ, తడబడుతూ, జవాబిచ్చాడు ... రాజేంద్రం "నాన్సెన్స్! యీ అబద్ధాలు నాదగ్గర చెల్లవ్! నీ వేషాలు నాకు తెలియనుకుంటున్నావా? యిది మొట్టమొదటిసారి కాదు నువ్వు ఆలస్యంగా రావడం! యెప్పుడూ యింతే...తెలివిమీరిన వాళ్లకి కొన్నిసారి చెబితేచాలు!" అధికారి సీత్కారిచాడు

రాజేంద్ర యీ అవమానాన్ని భరించలేకపోయాడు. తన తప్పేమీ లేకున్నా అధికారి అలా నిందిచడం సహించలేకపోయాడు...కష్టంతో క్రోధాన్ని దిగమింగాడు...తను వొకరిబానిస! తన జీవితం అధికారి పిడికిటిలోవుంది. తలచుకుంటే పురుగుని కాలితో రాచివేసినట్టు తనని నాశనం చేయగలడు... అలాంటి వాడికి యేమని చెప్పి ప్రయోజనంకన్న నష్టమే అధికం! పొట్టేలు పసిబాన్ని పడకొట్టాలని కొమ్ములు విరగకొట్టుకున్నట్టు...సిగరెట్ కాల్చిపారేసినట్టు, తనని వుద్యోగంనుంచి మరుక్షణాలో తొలగించగలడు!

"యేం నువ్వు చెప్పింది అబద్ధమేకదూ? నీ ప్రవర్తనేమీ సంతృప్తికరంగా లేదు. యిల్లాగైతే నిన్ను వుద్యోగంనుంచి తొలగించవలసి వుంటుంది సుమా!"

"లేదుసార్! నిజంగా వంట ఆలస్యమవడంవల్ల లేటయాను. యింకెప్పటికీ యిలా రాను. యీ సారికి క్షమించండి!"

"యెన్నిసార్లోయ్! ఆఫీస్ అనుకున్నావా సినిమాహాలనుకున్నావా నీ ఇష్టం వచ్చినప్పుడు రాడానికి, నీ యిష్టం వచ్చినప్పుడు వెళ్లడానికి! నీ కెందుకోయ్ గుమాస్తా వుద్యోగం, దర్జాగా దొరలయింట్లో కూర్చో!"

రివ్వురివ్వు వచ్చే బాణాల్లా, వ్యంగ్యంగా అనబడిన ఆ మాటలు, గురి తప్పకుండా గుచ్చుకున్నాయి. నిజంగా విచారించితే రాజేంద్ర యిందులో కావలెనని చేసిందేమీ లేదు. యిలాంటి ప్రమాదాలు యెవరికి మాత్రం సంభవించవ్? అంతమాత్రాన యింతగా నిందించాల్సిన అవసరం యేముంది? రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవుండదు యిష్టులైన వాళ్లు మహా మహా తప్పులు చేసినా, అవి అధికారిదృష్టిలోనికి రావు అయిష్టులు చిన్న పొరపాటు చేసినా, క్షమించరాని తప్పిదం అవుతుంది. రంగగద్దాలతో చూస్తే, స్వచ్ఛమైన నీళ్లు కూడా రంగుగా కనుపిస్తయ్ తన పక్కనే కూచుంటున్న గణపతి యెన్నిసార్లు ఆలస్యంగా రాలేదూ? అధికారి పల్లెత్తుమాట అంటేనా? యిద్దరూ వొకజాతివారు అంతే! అభిమానం, ప్రాపకం యెదురుగా తూర్చునే సుందరరావు, యేమీ పని చేయకుండా, నాటకమాడూ ఐదు గంటలు గడపనూనే తోకముడిచినా, అతని ప్రమక్తికే వెళ్లకు అధికారి గురుశిష్యుల్లా చేతనా? ఆశిష్యుడి దగ్గరనుంచి గురువుగారికి, దక్షిణలు, కానుకలు సమర్పితమవుతూంటాయి గురుశుశ్రూష యథాతథంగా నెరవేర్చబడు తూంటుంది. యిలాగూ, యెటొచ్చీ యీ రెండులక్షణాల్లో వొక్కటైనాలేని రాజేంద్ర మీదనే పిడుగు పడుతూంటా. తక్కిన సమస్తాల కంటె, యెంత నిజాయితీతో ఆఫీసు పని చేసినా, రక్తంపీల్చి పిప్పిచేసే ఆబానిసత్వము క్రమంగా నిర్వర్తించినా, అయిన దానికీ, కాని దానికీ, విరాళంగా చీవాటులు ముడుతాయి.

"వూ! యెందుకలా నిల్చున్నావ్ నా యెదురుగా? పనిచూడు. వెళ్లు!" అధికారి గద్దించేసరికి అగ్నిపరీక్ష నుంచి బైటపడ్డవాడిలా, కిక్కురు మనకుండా, తన సీట్లో వెళ్లి కూచున్నాడు. కాగితాలు తిరగేస్తున్నా, మనస్సు వాటిమీద నిలకడలేదు అధికారి అన్నమాటలు యింకా అతన్ని పీడిస్తూనేవున్నాయి. యింతకూ, యిన్ని అవమానాలకూ తన పేదతనమే కారణమని నిస్పృహతో నిట్టూర్చి, యంత్రంలా తన కార్యములో నిమగ్నుడయాడు.

* * *

మిత్రుడు శ్రీధరరావు సలహా రాజేంద్రబుర్రలో పనిచేస్తున్నది. నిర్మానుష్యమైన పార్కులో యెవరి ఆటంకమూ లేకుండా ప్రశాంతంగా యోచిస్తున్నాడు. దేశానికి తన లాంటి యువకులు అత్యావసరం. స్వాతంత్ర్య సమరంలో యువకులు అగ్రశ్రేణిని వహిస్తారు. యేదేశ చరిత్రను తిరగేసినా అదే నిదర్శనం ప్రస్ఫుటమవుతోంది. తమ దేశానికి ఆచరించవలసిన సేవ, కర్తవ్యం, అన్నీ విస్మరించి యిలా ఆత్మను చంపుకుని బానిసనుగూర్చి జీవితం గడపడం ఆమూల్యమని వ్యర్థపరచడంగాదూ? తన సహజశక్తుల్ని యేమాత్రం రాణింపజేయడానికీ, పెంపొందించడానికీ ఆస్కారం లేని జీవితమార్గం అవలంబించడం అవివేకమేమో! కాంతి పథాన్ని వదలి, చీకటిమార్గం అవలంబిస్తే పర్యవసానం హానికరంగా వుండదూ? నిజాయితీకి ప్రతిఫలం పయి అధికారిచే తూలనాడబడడం,

(7-వ పేజీ చూడుడు)

శ్రీ వి. శ్రీనివాసరావు

పూలవనము
"GARDENING"

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు	రు 3-0-0
12 ప్యాకెట్లు ఇంగ్లీషు కాయకూరలు	3-0-0
16 ప్యాకెట్లు స్వదేశీ కాయకూరలు	2-0-0
12 రకాలు రోజా అంట్లు	రు 6-0-0
12 రకాలు గ్రోటన్లు	రు 6-0-0
12 పండ్ల అంటులు	రు 12-0-0
12 రకాలు పుష్పముల అంట్లు	రు 6-0-0

యం. దేవప్పా అండ్ సన్,
ఫ్లవరిస్టు, బెంగుళూరు సిటి.

ఉబ్బసము

"చిత్రకోట్ అస్థమా రిమెడీ బూటీ." దీర్ఘవ్యాధిని ఒక్క మోతాదుతో కుదుర్చును. 7-1-47 పూర్తిగా నాడు తీసుకోవలెను. డబ్బాలు ఇంగ్లీషులో వ్రాయుడు.
Manager, MAHATMA NAGA BABA,
Ayurved Ashram, P. O. CHITRAKOT, U.P

CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జికురుపులు, వెన్నుగుడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలైనవానికి అమోఘమైన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

తయారీదారులు
THE SOUTH INDIAN MFG CO., MADURA.
ఏజెంట్లు: రాజన్ డ్రగ్ స్టోర్స్, వైనయ్యనాయక్ వీధి, మద్రాసు 3
సీతారాము జనరల్ స్టోర్స్, బెజవాడ.
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.
ఎం. సి. ఏ. హూడా అండ్ కో, 20, డామ్ స్ట్రీట్, కొలంబో.

గవర్నరుగూడ దీనిని ప్రశంసించినాడు

"మహాశక్తిచాత"యొక్క అద్భుతశక్తి.

కాంగ్రెసుయొక్క సిఫార్సులు.

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్ (దినపత్రిక), ఢిల్లీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యముల గురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూర్‌లోని మా ప్రధానకార్యస్థానమునకువిచ్చేసి అన్నివిషయములలోను సందేహానివృత్తి జేసుకొనవలెను.

(అడ్వర్ టైజర్)

కొలదికాలముక్రిందట పండిత్ రామూర్ పత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫా యత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణి," యనుపేర ప్రకటించినది. ఒకముసలివాడు కన్నులు కొండలయందు పసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మతోచెప్పెనట. శర్మజీ ఆ మహాత్ముని దర్శించి సదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేనుమూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశలైందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే సన్నగ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపోర, రొమ్ముపడిశము, టిబర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలున్నా, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ ఎం. బి. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాన్ విల్లా(మద్రాసు) మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని, తూనము 12 పౌలిలు హెచ్చెనని యును తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధి పోయెను. భోపాల్, రాజఖ్, బాల్టాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలీయందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనికో సమానమైన ఔషధములేదని వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్కగవర్నరు, కే. బి. సి. హెచ్. కుషిరుహమ్మద్, రాజా బహదూర్ ఆఫ్ కాలింపూర్ స్టేట్, హిందలగువారు మహాశక్తిదాతను వినోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియ మాపేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిష్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము: 20 గ॥ స్వచ్ఛమైన ఉత్కృష్టపొడి, 1 గ॥ స్వచ్ఛమైన తెల్లనాళి, 1½ మాష భీమసేని కర్పూరము మృదువగు రసంలో కల్పి నూరి కేళ్ళ పెడరలతో పుటము పెట్టవలెను. దానిని ఒకరుచుంగా కాకాళ కట్కా, 1½ మాష భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పుటము పెట్టవలెను. మూడవసారి ఒకరుచులు తగ్గిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము, మామచ్చేప నూరి వాల్ద నవారి ఒకగ॥ స్వచ్ఛమైన గంధకాష్టుసారం, 1½ కర్పూర భీమసేని, మామచ్చేప పుటము పెట్టవలెను. మరల పై నాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మెత్తగా 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, పరికి సరి "ఇంద్రబొగ్గు" చేర్చి, ఒక ఇనుప పెనము మీద కాల్చి, "ఇంద్రదాగు" మసిని తీసివేసి, మందును మెత్తగానూ, తర్వాత ఒకకుండలో పెట్టి భూమిలో లోతుగా బాతిపెట్టి దాదాపు నలుబదినెలలు తీసివేయడం ½ రతి, పాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవించవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-6 పోస్టు బిళ్లలు పంపుడు. (10 మాత్రలు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజి చేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 పిల్లింగులు మని ఆర్డరు ద్వారా గాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారా గాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd)
No. 407, Cawnpore (U. P.)
H. O. Shahjahanpur.

Our Agents:—
1. Mr. Raghubir Singh,
Sri Guru Nanak Authadhalaya,
Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma,
Maharishi Ayurvedic Karyalaya,
Khan Baoli, Delhi.
3. Mr. C. J. Madappa,
Roman Catholic Church, Pappliasseri
(P. O.) N. Malabar (S. I.)

మా ఔషధము పోలిన యితర ఔషధములకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయగలరు.

యుద్ధమందును, శాంతిసమయమందును ప్రపంచమందంతటా ఈ చిహ్నములు అసమానమైన నాణ్యతను సూచించును.

స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(కంపెనీ వాటాదార్ల బాధ్యత పరిమితమైనది.)

POST-WAR FOOTWEAR BY A FAMOUS MAKER



వెల్టెడ్ డర్బీ
పాదరక్షలు
నలుపు రంగువి రు. 19/4.
గోధుమ రంగువి రు. 19/12.

ఆదినుంచీ కూడా, పురోగమనానికి పాదరక్షలు, అత్యవసరమైయున్నది. భారతదేశపు రాజ్యాంగవేత్తలకూ, సాంకేతిక శాస్త్రనిపుణులకూ, సుఖకరమైన నమ్మకమగు పాదరక్షలు యీనాడు మరీ అవసరమైనవి. ఇదివరకు విదేశపు వెల్టెడ్ పాదరక్షగాని, తొడుగని వారంతా నేడు, కొత్త ఫ్లెక్సు యూనివర్సిటీ, గ్రాడ్యుయేట్ రకములు తృప్తికరముగా నున్నవని తెలుసుకున్నారు. అసలైన ఫ్లెక్సు పాదరక్షలన్నిటి మీదను పేరు, ఖరీదును చూచి కొనుడు. వీటిని నేకరించుట కష్టమైనచో, మీ సమీపమున గల ఫ్లెక్సు ఏజంట్లపేరు తెలిసికొనుటకు మాన్యుఫాక్చరర్లకు వ్రాయుడు.

THE FLEX DURABLE FOOTWEAR FOR INDIA

చీఫ్ ఫ్లెక్సు ఏజెంట్లు:
ది బల్లా షూ కంపెనీ,
మెస్టన్ రోడ్, కాన్పూరు.

ఎఫ్. డబ్ల్యు. టి. ట్రావెల్ గుడ్సు తయారింపు
ది నార్తు వెస్టు టానరీ కంపెనీ, కాన్పూరు.

బలహీనత పాపము

ఈ రోజుల్లో ప్రతివాడూ ఏదో ఒక రకమైన దౌర్బల్య దశలో నుంటున్నాడని వైద్యులంటారు. దానికి హేతు కేమి టంటే ఆహార లోపము చేత యీ రోజుల్లో సమపాళ్లలో పుష్టికరమైన ఆహారము లభించుట లేదు. ఈ లోటును పూర్తి చేయుట కేదైన నొక బలవర్ధకమైన మందు నా సేవించవలెను. ఇందుకు గినియా గోల్డు టానిక్కు సరియైన మందు. దౌర్బల్యము, కాలవార్ధక్యము, జీర్ణకోశ, నరసంబంధ సకల వ్యాధులకు వైద్యులు గినియా గోల్డు టానిక్కును సిఫార్సు చేస్తారు. గినియా గోల్డు టానిక్కు యౌవనప్రారంభవళక్షత్వాత్పాతముల సమూలరించి, ప్రాణోద్రేకయత్నాలను, బలపరిచి, జీవశక్తిని వృద్ధి కావించును. ఒకసారి గినియా గోల్డు టానిక్కును వాడి, జీవితానందము ననుభవింపుడు. పూర్తి మోతాదు రూ 5/-



తపాలా కర్చులు ప్రత్యేకము. మీ చిరునామా ఇంగ్లీషులో వ్రాయుడు.

AMRIT MEDICINE Co., (A. P. M.)
Guru Nanak Nagar, AMRITSAR. 7 (2-69)

ఎల్లప్పుడు నమ్మదగినది
అన్ని ఆగిపోయినతరువాతగూడ పనిచేసే "ఎక్సైడ్" బ్యాటరీని సంపూర్ణంగా విశ్వసించి దానిపైన ఆధారపడవచ్చును

Exide
బ్యాటరీలు
కార్లకు — ట్రక్కులకు — బస్సులకు

లోకల్ డీలర్సు:—ది జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. మౌంట్ రోడ్, మద్రాసు, బందరు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.

Ex 725a

సముద్రంలోని నీటిబొట్టు

(వెనుకటి తరువాయి)

కుట్రదారులు, నీతి నియమాలు లేని స్వార్థపరులు స్త్రీపాశకుల మధ్య నలిగిపోతున్నాడు. ఆరు నెలల పసుపాపంల్లో వాడు వీరవుతానట! తనూ అలా పతనం అయిపోతాడేమో... "అలాంటి నీచులకోసం నీ రక్తం ధారపోయడంకన్న దేశకోసం శ్రమించడం వుత్తమమని తెలుసుకోలేకపోయావా?" అన్న శ్రీధరు మాటల్లో యెంతేనా సత్యం వుంది...తనేం విద్యాహీనుడూ కాడు. ఆదినుంచీ జాతీయభావాలు, దేశభక్తికలిగినవాడే. కానీ అతని ఆశయాలని బ్రిటిష్ పాలకులేవారు తేలకపోయారు. బంధువులు, తలిదండ్రులు, ప్రభుత్వోద్యోగాల్లో బాగా స్థిరపడినవారల్లో జీర్ణిపజేసుకున్నారు. యెప్పుడూ చీకట్లోనే నివసిస్తుండే, గబ్బిలం వొక్కసారి వెలుగుచూడలేదు... సూచనా భరించలేదు. ఆ వెలుగుకన్న చీకటే తనకు సుఖప్రదాయమని విశ్వసిస్తుంది పైగా! రాజకీయాలు, దేశసేవ,అనే నాటగా "రాజేంద్ర తలిదండ్రులకు విధ్రోహంగా, విదేశ శూన్యంగా తోచాయి' మూడాడి పిడోపిచ్చి! దేశంఅట! స్వాతంత్ర్యంఅట! యేదో చదువుకున్నాడు యింత వుద్యోగంచేసి నాలుగురాళ్లు సంపాదించి, గౌరవంగా బ్రతుకుతూ పెద్దల్ని పోషించక యీ అర్థంలేని కబుర్లెందుకూ? కూటికా, గుడ్డకా? అడుగడుక్కీ మూఢనమ్మకాల్తో రాజేంద్రకు పంకులసమరమే! రాజేంద్ర కౌబట్టి తన సిద్ధాంతాలకు, అభిప్రాయాలకూ నీళ్లు వదలకుండా వుండగలిగాడు. పైగా ఆర్థికదుస్థితి అతడి పురోగమనానికి అవరోధమై కూచుంది. తను యింత చదువూ చదివింది చివరకు వోగుమస్తాగిరికోసమా! స్వతంత్రంగా జీవనం సాగిస్తుంటే రాజకీయాల్లో పాల్గొని దేశవిముక్తికోసం పాటుపడదామా అంటే ఆర్థికబలం కూన్యం-"నాలాగే యిలా యెంతమంది యువకులు సందిగ్ధావస్థలో వున్నారో? రాజకీయాలు డబ్బున్న వాళ్లకే నేమో అనే శంకకూడా బయల్దేరుతోంది" అని విషాదం భరించలేక నిస్పృహ చెందినరోజులూ వున్నాయి...వుద్యోగం చేయకతప్పదు. జీవనోపాధికోసం యేదో వొకటి తెగిద్దామనుకుంటే అమ్మా నాన్న జ్ఞాపకం వస్తారు. తన ఆశయాలకు ప్రోద్బలమిస్తూడానికి బదులు తనస్వేచ్ఛాభావాల్ని అణగదొక్కుతూ, సంకెళ్లనిబిగిస్తున్నారు.

అంతేగాదు అతని పరిస్థితి ఆఫీసులోనేగాక యింట్లోగూడా దుర్భరంగా వుంది ... ఆఫీసులో అధికారినియంతృత్వం. యింట్లో తలిదండ్రుల నియంతృత్వం సుఖంగా కాసేపు విశ్రాంతి తీసుకోనివ్వరు. యింట్లో కాలుపెడుతూనే సిద్ధంగా వుంటారు దాడికి. పెళ్లిచేసుకోమని పదేపదే యిబ్బందిపెట్టుకుని వొకటేపోరు! రాజేంద్రకు వాళ్ళ మూఢత్వం అర్థంగాలేదు. తనపోషణ, తల్లిదండ్రుల పోషణచేయలేనిఆర్థికస్థితిలోవుంటే పైగా మరో భారమెందుకో? తాను దూరదానికే గంతలేనప్పుడు మెడకో డోలన్నట్టు. కాకపోయినా పెళ్లిచేసుకోనంతకూ త్రాన ప్రపంచం తలక్రిందులైపోతుందాయేం? జీవితంలో పెళ్లి ప్రధాన సమస్యగానే రాజేంద్రసిద్ధాంతం యీ పరిస్థితుల్లో పెళ్లి చేసుకుని మాత్రం తనేం సుఖపడగలడు గనక? పెళ్లిగాపం దా జీవితంలో యింకా ప్రధాన విషయాలసేకం వున్నాయే? యెప్పుడో బుద్ధిపుట్టినప్పుడు, తన ఆర్థికస్థితి బాగుపడినప్పుడు-చేసుకోవచ్చు. దానికోసం యింతగాదాం తం యెందుకో! అనుకుంటే "ఏతే యిలాగెన్నాళ్లుంటావ్ పెళ్లి పెటాపటాలు లేకుండా? బ్రహ్మచారివిపోతావా?"అంటా డకనినాన్న. ఆవునయ్యా, బ్రహ్మచారిగా వుండగూడదా? అలావుండిపోయిన వాళ్లెందరు లేరు? వాళ్లంతా బ్రహ్మచార్లయినంత మాత్రాన యేం విపత్తులూ సంభవించలేదే! పైగా సంసార బంధాలు లేకపోవడంవల్ల, దేశానికో, కళకో, తమ జీవితాల నర్పించి ధన్యులయారు. తనకూడ అలాంటి వున్నతాదర్శాల కోసం పాటుపడవచ్చు...యీ మాట చెబుతూనే అమ్మ గోరుముంటుంది..."నాయనా! నేం మాత్రం యెన్నాళుంటాం? యేదో నీవు పెళ్లి చేసుకుంటే, ఆ ముచ్చట కాస్త తీర్చుకుందామని మా ఆశ!"

తమ ముచ్చట తీర్చడానికి, తను ఆత్మవిశ్వాసాన్ని చంపుకోవాలనేనా వారి వుద్దేశం? వొకరి సుఖం కోసం మరొకరు కష్టపడాలంటే, స్వార్థమే అవుతుంది... యిన్నాళ్లు పోషించి, పెద్దవాణ్ణి చేసినందుకు, ప్రతిఫలమిదేనా అనొచ్చు... అయితే ప్రతిఫలమంటే వో అర్థంలేని "ముచ్చట" కోసం తను కడగండ్లకు లోనవ్వాలి? ... అబ్బ!

రాజేంద్ర మిద్దాంత మేమలేదు... ఆతడినావ పడిపముద్రంలో వుంది ... అన్నివేపుల నంచీ పుక్కుంగతరంగాలు భీషణరీతిలో తన నావను తీకొంటున్నయ్...వాటినుంచి రక్షించబడి,నావ తీరం చేర్చబడాలి...రాజేంద్ర ముఖ్య నిర్ణయానికి రావలసిన సమయం వచ్చింది. ఆతడి స్వప్నం నుంచి కలిసేపోయిన నిప్పుచప్పుడు మార్గం మార్చు, జెర్రలుని సూర్యం యేదా అని తడుక్కుంటుకుంటున్నాడు...నాలుగుబాటలు! వొకక్లిష్ట మార్గాన్ని సంచరించాలి అంటే, భద్రతకోసం ఉపేక్షించడం అవివేకం...నుండేం జరుగుతుంది, జీవన మెలా సాగించాలి, అనే సమస్యలను యోచించకూడదు.

రాజేంద్ర దృఢతనమన్నుడయాడు... యిక నేమైనా సరే రాజకీయోద్యమంలో ప్రవేశించి దేశంకోసం తీవ్రంగా కృషి చేయాలనుకున్నాడు...బంధాలన్నిటినీ వదలించాలి రెండోరోజున రాజేంద్రుడి రాజీనామా పత్రం అధికారి చేతులనలంకరించింది...ఆపీడపోయింది" అనుకున్నాడు. యింటిల్లపాదీ అతడివ్యయను తీవ్రంగా నిరసించారు. ప్రతిఘటించారు...బెదిరించారు. రాజేంద్ర నిశ్చలంగా వుండిపోయాడు "నీలాంటి వ్యర్థుడికి యింట్లో స్థానం లేదు. సంపాదించకుండా తిని యింట్లో కూర్చునేందుకు మేం వొప్పుకోము—" రాజేంద్రకు బహిష్కారం...

రాజేంద్ర క్షణమాత్రం తొణకలేదు. తన నిర్ణయాన్ని, స్థిరం సలహాని అక్షరాలా పాటించి తీరడానికి సంకల్పించాడు...రాత్రిబగళ్లు వుద్యమ లో పనిచేయసాగాడు...ఆత్మసుఖాలకు వుద్వాసన చెప్పాడు-మిగతా ప్రపంచంతో అతడికి సంబంధం లేదు. అందరూ యీ పరివర్తనానికి దిగ్భ్రమజెందారు. ప్రభుత్వం దృష్టి యితనిమీద బడింది. సి. ఐ. డి. నీడలు అతనివెంటనంటాయి. వుద్యమం తీవ్రరూపం దాల్చింది. స్వీకరణిత్సాహంతో, రంగంలోని కురికాడు. యింకా యీ రక్షణ చట్టం తరపున ప్రభుత్వ కారాగారం రాజేంద్రను రెండేళ్లు అతిథిగా వుండమని ప్రీతితో ఆహ్వానించింది!

* * *

రాజేంద్ర జైలులో పలుహింసలకు గురిఅయాడు. జైలధికారుల కేవలం మానుషత్వం యేకోశానా లేని నరరూపరాక్షసుల్లా ప్రవర్తించారు. రాజకీయఖైదీవనా 'సి' క్లాస్ జైల్లో హంతకులు, బందిపోటు దొంగలు, యేవిధంగా చూడబడతారో ఆవిధంగా చూడబడ్డాడు. చదువుకోడానికీ, వ్రాసుకోడానికీ యెలాంటి సౌకర్యాలు లభించకపోయాయి. బంధుమిత్రుల్తో వుత్తరప్రత్యుత్తరాలు జరపడానికి కూడా దుర్లభమైంది. జెట్టి చాకిరీ చేసిన సమయాలుకూడా వున్నయ్. వాళ్ల కివ్వబడే ఆహారం కుక్కలకైనా సహించదేమో! అనారోగ్యంగావుంటే వైద్యసహాయం బొత్తిగా వుండదు. పై అధికారులకు యీ అక్రమాలు విన్నవించబడ్డా తగినచర్య యెవరూ తీసుకోరు. పైపెచ్చు అధికారులకు ఫిర్యాదుచేశారని రాజేంద్రలాంటివాళ్లని జైలువార్డర్లు క్రోధంతో మరీ హింసలకు లోనుచేశేవారు. వెంకటపల జాతీయమహానాయకుల పదవుల్ని స్వీకరించి, యీ అనాథుల ప్రసక్తి తీసుకోరు-పేరుపొందిననాయకులకు జైళ్లల్లో అన్నిశ్రద్ధలూ తీసుకోబడతాయి. దేశసేవలో కూడా యీ తారతమ్యా లెందుకో! రాజేంద్రలాంటి సామాన్య రాజకీయఖైదీల విషయం యెవరికొచ్చారాలీ? రెండేళ్ళలోనూ, ఆరోగ్యం నాశనమై గుండెజబ్బుతో చిక్కిశల్యమైపోయాడు. విడుదలతర్వాత రాజేంద్ర నెవరూ గుర్తించకపోయారు. గృహానికి మరలివెళ్తే తన నాదరించేవాళ్లెవరు? ఒకమాట త్యజించాక తిరిగివెళ్లడం అసంభవం. ఆతను నిర్బంధించబడ్డం, రెండేళ్లతర్వాత విడుదలకావడం, యెవరూ గమనించలేదు. రాజేంద్ర అజ్ఞాతుడయాడు. ప్రపంచం, సమాజం, యితడిని నిర్లక్ష్యించింది. భుక్తి గడవడం కనాకష్టమైపోయింది. తన వ్యక్తిత్వాన్ని చంపుకుని యితరుల దయాధర్మాలమీద ఆధారపడి జీవించడం నీచ మనిపించింది రాజేంద్రకు. రోజులకొలది పస్తువుండడం, యెవరేనా యెరిగినవాళ్లు భోజనంపెడితే తినడం, రాత్రి ఆరేపడికి యేదో వొక యింటి అరుగుమీద దేహాన్ని ముడుచుకోవడం—యిదీ అతని జీవితం! రాజేంద్ర త్యాగం,—దానికి ప్రతిఫలం, జాతీయతకు తీరని కళంకమైపోయింది.

* * *

ఊరేగింపు ముందుకు సాగిపోతూనే వుంది. తన జీవిత సంఘటనలతోనంతో రాజేంద్రకళు చెమ్మగిలాయి పూరేగింపు జనసంఖ్య యెక్కువవుతూనేవుంది. ఒక్కసారిగా విద్యుల్లతమెరిసి, తిమిరసమూహాలని ఛేదించింది. నిద్రిస్తున జాతీయోత్సాహం నటుకున్న మేల్కొనింది రాజేంద్రలో—వొక్కవుదుటున లేచి "జై స్వతంత్ర భారత్—నిప్లవం వర్ధిల్లాలి" అని గట్టిగా కేకలు వేసు, పరుగెత్తాడు. జనసంఖ్యనిస్తుపోయి చూస్తున్నారు. ఎవరో పిచ్చివాడనుకున్నారు. రాజేంద్ర కేకలు వేస్తు, అడ్డంవచ్చినవాళ్లని నెట్టివేస్తు, వొక కుర్రవాడి చేతిలోని పతాకాన్ని గ్రహించి పూరేగింపులో దీనమ్మాడు—తరంగం విసర్పంలా బుసకొడుతూ, ఫేనపుంజనిమంజళ్లగిస్తూ, పరుగులుతీస్తున్నది. పూరేగింపు ముందుకు సాగిపోతూవుంది. త్రివర్ణపతాకాలు అటేయంగా, రెపరెపలాడుతూ వున్నయి.

సామ్యవాద ప్రజాస్వామ్యము

(కిత్రితేజ తరువాయి)

యుద్ధ-శకమూ, శాంతి-శకమూ కాని యీ కాలం, యింత చీకటిమయంగా ఉన్నప్పటికీ, అధమం కొన్ని ఏళ్లదాకా నైనా, భౌతికారోగ్యాన్నీ, మతిస్థిమితాన్నీ, ఉత్పత్తులనూ యథాస్థితికి తెచ్చుకోవేందుకు అవకాశ మిస్తూంది.

ఆసియా, యూరప్‌లలో సోవియట్ పురోగమనం అరికట్టబడింది. మూడు విషయాలీ ఫలితాన్ని సమకూర్చాయి.

(1) అమెరికా, బ్రిటిషు ప్రభుత్వాలు సోవియట్ విస్తరణను, ఏడాదికాలం, టైగ్నెన్ శక్తుల ప్రయత్నాలతో సోవియట్‌ను సమ్మతి పరచేందుకు ప్రయత్నించి చివరకు విస్తరణకు అభ్యంతర పెట్టాయి.

(2) సోవియట్ పత్రికలలో నేను చదివినట్టు, సోవియట్ యూనియన్‌లోనే, యుద్ధానంతరం నీరసపడితులేర్పడి, క్రైస్తవులను చాలా కలవరపెడుతున్నాయి.

(3) తూర్పు యూరప్‌లోనూ,జర్మనీలోనూ సోవియట్ ప్రతికూల్యత వైనాలో కమ్యూనిస్టు సైన్యాల తిరోగమనాలు.

సోవియట్ నాయకులు ఈ నూతన ప్రపంచపరిస్థితులను గూర్చి తీవ్రంగా ఆలోచిస్తూ, ఈ పరిస్థితులకు తగినట్టుగా తమ పద్ధతిని పెదుకోగోందుకు తడుముకులాడుతున్నారు మాస్కో అనేక విధాలుగా కొత్త ప్రయత్నాలు చేస్తూ కొత్త పోకడలుపోతూంది: అందుకనే సోవియట్ మంత్రాంగ నీతి చాలా ద్వంద్వంగా ఉంటూందని, తప్పు అభిప్రాయాలు కలుగచేస్తూంది.

యూరప్‌లో ఉన్నప్పుడు నాకు బాగా మనకు నాటింపల్లా, జర్మనులకు రష్యా అంటే ఉన్న ద్వేషమే. ఇతరంగా నమ్మదగిన వార్తలనుబట్టి, యుగోస్లావ్, పోలిష్ బల్గేరియన్, రుమేనియన్, హంగేరియన్, పర్గాలుకూడా, రష్యాను, కమ్యూనిస్టుపద్ధతులకు ప్రతికూలంగానే ఉన్నాయి.

ఇదే మంచిశకునము. ప్రపంచమ, నియంతృత్వమో, ప్రజాస్వామ్యమో, నిర్ణయించుకోవలసి ఉంది. రష్యా, ప్రళయంలాగా ముంచుకు మీదపడుతూంటే, నిర్ణయించుకోనేందుకు ఈ అవకాశముండదు. ఇప్పుడు రష్యన్‌పోటు తగ్గి, తీరలో ఉంది.

యూరప్ ఆసియాలలో, ఆలోచనా క్రమం, కేవలమూ అటో, లేక ఇటో ఉండకుండా ఉండటము చాలా ఆశాజనకంగా ఉంది. సంయుక్తరాష్ట్రాలకు వెలుపల ఉన్నవారిలో బహుళ సంఖ్యాకులు ధనిక్యశక్తులనన్న, "కేపిటలిజమ్—కమ్యూనిజమ్" అన్న దృష్టితో చూడటం లేదు. ఆకలంకంగా ఏ ఒక్కదానినీ వారపేక్షణీయంగా చూడటం లేదు. ముఖ్యంగా జర్మనీ, ఇంగ్లాండు, ఆస్ట్రియా, ఇండియాలలోని ధీశాలులూ, వారి ముఖ్యబలమైన జనులూకూడా, ఎక్కువపాలు సామ్యతత్వమూ, బహుకొద్దిగా ధనికవాదమూ, కలిపిన మేళవింపు కావాలంటూన్నారు. ధనికవర్గాలను పూర్తిగా రూపుమాపేందుకు వారు సిద్ధంగా లేరు. ఏతత్ఫలితంగా పశ్చిమ సర్వశక్తాత్మక నియంతృత్వానికి వారు భయపడుతున్నారు. విదేశాలలో నేను తిరిగిన నాలుగునెలలలో ఎక్కడచూచినా, "సామ్యవాద ప్రజాస్వామ్యం" "మిశ్రమ ఆర్థికస్థితి", "ప్రజాస్వామ్యసంకలిత ఆర్థికవిధానము." ఇవే ప్రపంచ జాఢ్యాలన్నిటికీ, నివారణోపాయాలుగా చెప్పకోటం విన్నాను. హిట్లర్, రష్యాల్పపవేశంతో జైటప్రపంచాని కంతకూ, నియంతృత్వాలంటే మునుపటికన్నా భయం మెక్కువైంది. ఇప్పుడున్న సమస్యా, ఏ విధానం వ్యక్తిస్వాతంత్ర్యానికి విశాలావకాశం ఇచ్చి, వ్యక్తి వికసనానికీ, జాతి పురోభివృద్ధికీ తోడ్పడుతుందన్నదే. "ప్రభుత్వమూ, సహకారసంఘాలూ, విజ్ఞేయశక్తులూ, తమ ఆర్థికశక్తులనూ కలపోసుకోవలె" నన్న పరిష్కారపుమాట ఇంత వరకు బహుళాదరణ పొందినది.

ఇది కేవలం తాత్త్వికవిషయంకాదు. బెవిన్, జర్మనీలోని బ్రిటిష్ భాగంలో, పరిశ్రమలను సోషలైజ్ చేసేందుకు తయారౌతున్నామని బహిరంగంగా చెప్పాడు. జర్మనీ అమెరికన్ భాగంలోని మిలిటరీ గవర్నర్ "జనరల్ క్లే వాతో "జర్మనీరాష్ట్రప్రభుత్వాలు ఇవ్వగిన్నీ అవి తమ పరిశ్రమలను సోషలైజ్ చేసుకోవచ్చు" నని చెప్పాడు అవి బహుశా ఇష్టపడే ఉండవచ్చు.

యూరప్ ఆసియాలలో ప్రతిచోట లైలు దేశతూన్న ప్రశ్న యిదే: సంయుక్త రాష్ట్రాలు కొత్తదారికి సహాయంచేస్తాయా, లేక ఎద్దతేలు కొయా? అమెరికా నూతన పరిణామశక్తిని ప్రతిష్ఠిస్తూ పాత కేపిటలిజమ్ కొనసాగాలని పట్టుపట్టుకూర్చుంటుందా?

విప్పుపెట్టెలు
మంచి కమిషనుతో "స్టాండర్డు" మరియు "బ్రాండు" విప్పుపెట్టెలు చాకలేట్లలో దొరకును. కొలది పీజెస్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు:
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

కుష్ఠు ★ బొల్లి
వివరములు ఉచితము. కార్డువ్రాయుడు. వేదే.
రెడ్డి & కో.,
(రిజిస్టర్డ్)
H. O.
గోపాలపురం
తణుకు తూ. గోదావరి.
బ్రాంచి ఆఫీసులు:
అత్తిలి | బెజవాడ
బస్‌రోడ్ | గాంధీనగరం
వాల్తేరు | కటక్
R. S. పోస్టు | బక్సీబజార్
సికిందరాబాద్, 3560 కింగ్స్‌వే.

ఆరోగ్యమందిరము
సర్క్యు సుమైదానము
గవర్నరుపేట, బెజవాడ.
శ్రీ డాక్టరు లక్ష్మీపతిగారు ఈ నెల 24, 27, 28, 29, 30, 31 తేదీలలో బెజవాడలో రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.
బెజవాడ, 17-12 46. } సర్వాధికారి, ఆరోగ్యమందిరము.

లకోటాపత్రాలు
5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి పీజుపేసి పంపిన దేవీమహిమచే పరిశమలు వ్రాసి మీ పీజుకవరు వస్తే పంపుబడు రు 2/- పంపిన పరిశం వెంటనే వారీ రు 3/- పండిత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

మీ గొంతు
ఊపిరితిత్తులను కాపాడుడు
దగ్గు, పడిసెము, జలుబు, గొంతునొప్పి లేక శ్వాసనాళి ప్రదాహములవలన మీరు బాధపడుచుండిన విమనివారక ఆఘాతనుళికలు పెప్సు యీ బాధను అతిశీఘ్రముగా నివారణచేయును.
పెప్సు నోటియందుంచుకొనిన, దీనిలోని మందుప్రభావము గాలినిపీల్చినప్పుడల్లా ఊపిరితిత్తులలోనికి వ్యాపించును, ఈరీతిగా పెప్సు అంటువ్యాధులకు మూల కారణమగు క్రిములను నిర్మూలించును. గొంతుకు అడ్డుపడుచుండిన కఫమును తొలగించి, గొంతునొప్పినిత గ్గించును. పెప్సు ఎదురుదొమ్ము, ఊపిరితిత్తులకురక్షణ చేకూర్చును.
పెప్సు గాజుసీసాలలో ప్యాకింగు చేయబడి, సీలు చేయబడును. కార్డుస్ట్రాక్ ఉపయోగించు విధానంకూడా పంపబడును
ఏజెంట్లు:—
మెసర్సు దాదా & కో., పి. టి. మద్రాసు
ఎల్లప్పుడు పెప్సు సేవింపుడు.
PEPS
వివనివారక ఆహార గుళికలు

ప్రతి తల్లియును ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటరు యొక్క శ్రేష్ఠమైన గుణమునుఎరుగుదురు అది బిడ్డలను కాపాడుచున్నది
WOODWARD'S GRIPE WATER
keeps baby well
"పాములతో పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్ వాటర్. కాబట్టి మీ బిడ్డల క్షేమం కొరకై తల్లులు దీనిని దాగా గమనించవలెను.
I-WW108-111 TEL W. WOODWARD LTD LONDON ENG. A. O.

టెండరు
బకింగ్‌హాం కెనాలు మైలు 123/4 నుండి 128/7 వరకు మధ్యనున్న పైడేరు వద్దున 15-1-47 నుండి రెండు సంవత్సరములవరకు గుల్లలు (Cirithiam shells) తీసుకుటకు టెండర్లు కోరబడుచున్నవి. రు 25/- లు డిపాజిటుతో టెండర్లు తే 1-47 తేదీలోగా దిగువ సంతకము చేసినవారికి చేరవలెను.
P. K. JACOB,
Asst. Director of Fisheries (Marine Biology) West Hill.

ప్రకటన
పరిశుభ్రమైన ఆకులక్క, బిళ్ళలక్క కావలసినవారు యీ క్రింది వారినుండి స్టాకులు తెచ్చుకొనవచ్చును ఎస్. వి. రాజు షెల్లాక్ అండ్ ప్రొడ్యూస్ బ్రోకర్, తాత్కాలికపు అడ్రసు: బల్లిపీఠి, విజయనగరము, బి. ఎన్. రైల్వే.

కావలెను
చౌకరకపు సిగరెట్లు,నిప్పుపెట్టెలు, సబ్బులు,తలనూనెలకు ఏజెంట్లు కావలెను. మచ్చులకు, మరకులకు, 1947-వ సంవత్సరపు ఉచితక్యాలెండరుకు వ్రాయుడు:
FEDERAL INDUSTRIES,
No. 330, Labore. 8 (2-70)

లోకప్రసిద్ధిపొందిన
వి. వి. రాజన్ అండ్ కంపెనీవారి
శ్రేష్ఠమైన మదరాసు నశ్యం
R. S. సుగంధ ముక్కుపొడి.
అన్నిటిలో సాటిలేనిది.
దర వివరములకు వ్రాయుడు.
తయారుచేయువారు:—
వి. వి. రాజన్ & కంపెనీ,
ఆర్కోణం. Arkonam, N. A. Dt.